GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 27-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# ప్రభుత్వ భూమిలో భారీ కమర్షియల్ నిర్మాణం..!

## నకిలీ పత్రాల మాటేంటి?

కాసుల కక్కుర్తికి ప్రభుత్వ భూమి కనిపించడం లేదా?

- రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా స్పష్టం..!
- అనుమతులు ఇవ్వలేదని RTIలో తహసీల్దార్ లిఖితపూర్వక సమాధానం..!
- అయినా యథేచ్ఛగా సాగుతున్న నిర్మాణ పనులు..!
- వరుస కథనాలు వస్తున్నా.. అధికారుల్లో చలనం ఏదీ?
- అధికారుల మౌనంపై అనేక అనుమానాలు!
- GHMC అధికారుల పాత్రపైనా ఆరోపణలు!

ప్రభుత్వ భూమి కబ్జా?

2లో

పూర్తి సమాచారం తో రేపటి సంచలన కథనం ద్వారా మీ ముందుకు

నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపుకస్తుంది!




# పిల్లల ఆకలి తీర్చే చేతులకు జీతాల కరువు..

మూడు నెలలుగా వేతనాలు రాక ఆవేదనలో మధ్యాహ్న భోజన కార్మికులు

- మూడు నెలలుగా వేతనాలు పెండింగ్
- నెలకు రూ.3,000 గౌరవ వేతనం
- సకాలంలో చెల్లింపులు చేయాలని డిమాండ్
- చిన్నారులకు సేవ చేస్తున్న కార్మికుల ఆవేదన

3లో

# ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాల జోరు..! చోద్యం చూస్తున్న అధికారులు..!!

- హెచ్ఎండీఏ అనుమతుల పేరుతో బిల్డర్ల మాయాజాలం..
- సెట్‌బ్యాక్‌లు లేకుండానే ఐదు అంతస్తులు నిర్మాణం
- అనుమతులకు భిన్నంగా నిర్మాణాలపై పలు అనుమానాలు
- కొనుగోలుదారులను ఆకర్షిస్తున్న బిల్డర్ల ఫ్లెక్సీ పోస్టర్లు
- అదమరిచి ఫ్లాట్లు కొంటే నష్టపోయేది కొనుగోలుదారులే..!
- నిద్రావస్థలో అధికారులు, పర్యవేక్షణపై స్థానికుల అనుమానాలు
- నిర్మాణ దశలోనే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్
- అక్రమ నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించాలని స్థానికుల డిమాండ్
- అక్రమార్కులు అక్రమాలకు పాల్పడితే క్రైమ్ మిర్రర్ కాపు కాపు కాస్తుంది
- అధికారులు అలసత్వం వహిస్తే క్రైమ్ మిర్రర్ తట్టి లేపుతుంది

8లో




# కోదాడ హైవేపై మృత్యుఘోష..

# ఘోర బస్సు ప్రమాదం



## బస్సు-కంటైనర్ ఢీ.. ఆరుగురు మృతి.. 14 మందికి తీవ్ర గాయాలు

కోదాడ: దొరకుంట సమీపంలోని హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున 4.50 గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డివైడర్‌పై నిలిచి ఉన్న కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

కోదాడ ఆగస్టు 26 (క్రైమ్ మిర్రర్)



2లో

# ప్రభుత్వ భూమిలో భారీ కమర్షియల్ నిర్మాణం.. నకిలీ పత్రాల మాటేంటి?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:** ప్రభుత్వ భూమిలో భారీ కమర్షియల్ నిర్మాణం జరుగుతున్నా సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ పరిధిలోని సర్వే నంబర్ 27/1 భూమి ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు నిర్ధారించినట్లు సమాచారం. అయితే అదే భూమిలో ప్రైవేట్ వ్యక్తులు భారీ కమర్షియల్ భవన నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఇక్కడ మరో కీలకమైన అంశం అధికారులకే ప్రశ్నగా మారుతోంది. ఈ నిర్మాణానికి సంబంధించి అనుమతులపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా, తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎలాంటి నిర్మాణ అనుమతి ఇవ్వలేదని లిఖితపూర్వకంగా సమాధానం వచ్చినట్లు తెలుస్తోంది. ఒకవైపు భూమి ప్రభుత్వ భూమి.. మరోవైపు సంబంధిత రెవెన్యూ అధికారులు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేస్తున్న పరిస్థితుల్లో.. మరి ఈ భారీ నిర్మాణం ఏ ఆధారంతో కొనసాగుతోంది? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

### నకిలీ డాక్యుమెంట్లతో నిర్మాణం సాగుతోందా?

నిర్మాణానికి సంబంధించిన పత్రాలు, అనుమతులు ఉన్నట్లు చూపిస్తున్న కొన్ని డాక్యుమెంట్లపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవి నిజమైన పత్రాలా? లేక నకిలీ పత్రాలా? అన్నది సంబంధిత శాఖలు అధికారిక రికార్డులతో సరిపోల్చి నిర్ధారించాల్సి ఉంది. అసలు ఆ డాక్యుమెంట్లు ఎవరు సృష్టించారు?, ఏ కార్యాలయం నుంచి జారీ అయినట్లు చూపిస్తున్నారు?, వాటికి సంబంధించిన అసలు ఫైల్ ఎక్కడ ఉంది?, అనుమతులు ఇవ్వకపోతే అనుమతులు ఉన్నట్లు చూపించే పత్రాలు ఎలా వచ్చాయి? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

### కాసుల కక్కుర్తికి ప్రభుత్వ భూమి కనిపించడం లేదా?

ప్రభుత్వ భూమిలో ఇంత భారీ స్థాయిలో కమర్షియల్ నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు, ప్రజాసంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాసుల కక్కుర్తికి అధికారుల కంటికి ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న భారీ కమర్షియల్ భవనం కనిపించడం లేదా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. భవన నిర్మాణం బహిరంగంగానే జరుగుతుంటే.. ప్రతిరోజూ అధికారులు విధుల్లో భాగంగా పర్యవేక్షణ చేస్తున్నా.. నిర్మాణాన్ని గుర్తించలేదని చెప్పడం ఎలా సాధ్యమనే ప్రశ్న కూడా తలెత్తుతోంది.

### GHMC అధికారుల పాత్రపైనా ఆరోపణలు

రెవెన్యూ శాఖ పరిధిలో భూమి ప్రభుత్వ భూమిగా నిర్ధారణ అయినట్లు సమాచారం ఉన్నప్పటికీ, నిర్మాణ అనుమతుల విషయంలో GHMC టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్రపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవన నిర్మాణానికి దరఖాస్తు వచ్చిందా?, వచ్చి ఉంటే ఏ డాక్యుమెంట్లు సమర్పించారు?, వాటిని ఎవరు పరిశీలించారు?, నిర్మాణానికి ఏదైనా అనుమతి జారీ అయిందా?, అనుమతి లేకుండా నిర్మాణం జరుగుతుంటే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? అనే అంశాలపై GHMC అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### వరుస కథనాలు వస్తున్నా.. అధికారుల్లో చలనం ఏదీ?

ఈ నిర్మాణంపై ఇప్పటికే పలు కథనాలు వెలువడుతున్నప్పటికీ సంబంధిత అధికారుల్లో మాత్రం ఎలాంటి స్పందన కనిపించకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఒకవైపు ప్రభుత్వ భూమి అని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయని, మరోవైపు అనుమతులు ఇవ్వలేదని తహసీల్దార్ కార్యాలయంRTIలో లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు తెలుస్తున్నా.. నిర్మాణం మాత్రం కొనసాగుతుండటంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి విషయం వెళ్లినా చర్యలు ఎందుకు లేవు?, నిర్మాణాన్ని నిలిపివేయాల్సిన అవసరం లేదా?, అసలు ఈ నిర్మాణం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయి?, ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ కమర్షియల్ నిర్మాణానికి ఎవరు సహకరిస్తున్నారు? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తున్నాయి.

### ఉన్నతాధికారులు విచారణ జరిపితే అసలు విషయం బయటకు వస్తుందా?

ఖాజాగూడ సర్వే నంబర్ 27/1 భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, నిర్మాణానికి సమర్పించిన డాక్యుమెంట్లు, అనుమతుల వివరాలు, ఫైల్ కదలికలు, సంబంధిత అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరిపితే ఈ వ్యవహారం వెనుక అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ భూమిలో భారీ నిర్మాణం జరుగుతుంటే.. అధికారులు మాత్రం “మాకు సంబంధం లేదు” అన్నట్లుగా వ్యవహరించడం వెనుక కారణమేంటి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికార యంత్రాంగమే మౌనం వహిస్తే.. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సింది ఎవరు? అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, భూమి హక్కులు, నిర్మాణ అనుమతులు, సమర్పించిన డాక్యుమెంట్ల ప్రామాణికతపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 26:** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. మెరుగైన ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో పాటు ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు హెల్త్ కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని జయరాజు హెచ్చరించారు. ఉద్యోగుల జేఏసీ చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే. రాజయ్య, మాణిక్, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, యాదగిరి, నాయకులు అశోక్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ హైవేపై మృత్యుఘోష.. ఘోర బస్సు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురైన కంటైనర్ డివైడర్‌పై నిలిచి ఉండగా, దాన్ని గమనించని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కంటైనర్‌లో ఉన్న ఇనుప రాడ్లు బస్సులోకి దూసుకెళ్లడంతో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో కొందరు అందులో చిక్కుకుపోయారు. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

### మృతులంతా ఏపీ వాసులే

ప్రమాదంలో మృతి చెందిన ఆరుగురూ ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. ఎన్టీఆర్ జిల్లా పడమటి లంకపల్లికి చెందిన చెన్నకేశవులు నాగేంద్రబాబు, ఊట్కూరు మండలం తెల్లప్రోలు గ్రామానికి చెందిన యాసారపు చిన్ని, విజయవాడకు చెందిన బేలిపోగు మేరీ కృష్ణ, కొండూరు భావన వర్ష, సురవరపు షకీనా, పిడికిటి లక్ష్మీ తేజగా గుర్తించారు. పిడికిటి లక్ష్మీ తేజ ఫొటోను కుటుంబ సభ్యులు ఇవ్వడానికి నిరాకరించారు.

### ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

ప్రమాద సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### ఆసుపత్రికి క్షతగాత్రులు

ప్రమాదంలో గాయపడిన 14 మందిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన కొందరిని మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఇతర ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

### ఆర్తనాదాలతో ఆసుపత్రి

ప్రమాదంలో తమవారు ఉన్నారన్న సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసేందుకు వచ్చిన బంధువుల రోదనలు, ఆర్తనాదాలతో ఆసుపత్రి ప్రాంగణం విషాదంగా మారింది. మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక అంబులెన్సులను ఏర్పాటు చేసింది.

### పోలీసులు, అధికారుల తక్షణ స్పందన

ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, అధికారులు, వైద్య సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# ఘనంగా మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలు...

**రక్తదానం చేసిన యువకులు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలో మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని మంగళవారం రాత్రి కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన మస్జీద్ లలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం బుధవారం అల్విజాన్ మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్,కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ భృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో 45 మంది ఆరోగ్యంగా ఉన్న యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం సేవా భావంతో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని ఈ కార్యక్రమంలో హిందూ,ముస్లీం సోదరులు కలిసి పాల్గొనడం విశేషమనీ వారు పేర్కొన్నారు.రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు అందజేసినట్లు రక్తదాన శిబిరం నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, రమాకాంత్ రెడ్డి, నాయకులు సోఫీ, ఇంతియాజ్ ఖాన్,తయ్యుబ్ అలీ, ఆరిఫ్, సాజిద్, దున్న సురేష్, నవీన్ లతో పాటు మస్జీద్ కమిటీ అధ్యక్షులు, ఇమామ్, మౌలానాలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్‌కు మిత్రుల చిరు సన్మానం..!!

**కటకం అశోక్ కు మిత్రుల ఆత్మీయ సన్మానం**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కటకం అశోక్‌ను ఆయన మిత్రులు ఆత్మీయంగా సన్మానించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన మిత్రులు ఒకచోట చేరి కటకం అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రులు కటకం అశోక్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. రాజకీయాల్లో ఎవరి సిద్ధాంతాలు, అభిప్రాయాలు వారివి అయినప్పటికీ వ్యక్తిగత స్నేహం, ఆత్మీయతకు అవి అడ్డంకి కాదని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. మిత్రులంతా కలిసి అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కటకం అశోక్ మాట్లాడుతూ తన రాజకీయ ప్రయాణంలో మిత్రులు అందిస్తున్న ప్రోత్సాహం, ఆత్మీయత ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. రాజకీయంగా భిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ స్నేహబంధాన్ని గౌరవించే మిత్రులు తనను అభినందించేందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అశోక్ మిత్రులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# పిల్లల ఆకలి తీర్చే చేతులకు జీతాల కరువు..!!

**- మూడు నెలలుగా వేతనాల కోసం ఎదురుచూపులు**

**- ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆవేదన**

**- అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి**





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం సిద్ధం చేసి అందిస్తున్న వంట కార్మికులకు మాత్రం మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు తమకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. ప్రతిరోజూ ఉదయం పాఠశాలకు చేరుకుని విద్యార్థుల కోసం వంట చేయడం, భోజనం వడ్డించడం, వంట పాత్రలను శుభ్రం చేయడం వంటి పనులను నిర్వహిస్తున్నప్పటికీ తమకు మూడు నెలలుగా గౌరవ వేతనం అందకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్కువ మొత్తంలో లభించే గౌరవ వేతనం కూడా సకాలంలో అందకపోవడంతో కుటుంబ అవసరాలు తీర్చుకోలేక కష్టంగా మారిందని చెబుతున్నారు. తెలంగాణలో కుక్-కమ్-హెల్పర్లకు నెలకు రూ.3,000 గౌరవ వేతనం చెల్లించే విధానం ఉంది. ఇందులో కేంద్ర వాటా రూ.1,000 కాగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.2,000 చెల్లిస్తోంది. ఇప్పటికే తక్కువ గౌరవ వేతనంతో విధులు నిర్వహిస్తున్న తమకు నెల తరబడి డబ్బులు అందకపోవడం మరింత భారంగా మారిందని కార్మికులు వాపోతున్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించడంలో ఎలాంటి లోటు రాకుండా తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నామని, ప్రభుత్వం తమ సమస్యను కూడా అదే విధంగా పట్టించుకోవాలని కోరుతున్నారు.

**అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి**

మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి తమ ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని మధ్యాహ్న భోజన కార్మికులు సంబంధిత విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి జాప్యం పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పిల్లల కడుపు నింపే బాధ్యతను నిర్వర్తిస్తున్న తమ కుటుంబాల కడుపు నింపేందుకు కూడా ప్రభుత్వం వేతనాలు సకాలంలో అందించాలని కార్మికులు కోరుతున్నారు.

# అమెరికా ఆటా పర్యటన విజయవంతం.. ఎల్ఎన్ రెడ్డికి ఘన సన్మానం

**యువతకు ఎల్ఎన్ రెడ్డి ఆదర్శప్రాయుడని కొనియాడిన జైపాల్ యాదవ్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** అమెరికాలో ఇటీవల జరిగిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వేడుకల్లో పాల్గొని విజయవంతంగా స్వగ్రామానికి తిరిగి వచ్చిన రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహారెడ్డి (ఎల్ఎన్ రెడ్డి)కి ఘన సన్మానం నిర్వహించారు. కడ్తాల్ మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు కలిసి ఎల్ఎన్ రెడ్డిని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. కడ్తాల్ సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జాతీయ స్థాయిలో గ్రామానికి గుర్తింపు తీసుకురావడంలో ఎల్ఎన్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు. ఆయన ప్రస్థానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విదేశాల్లో స్థిరపడినప్పటికీ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, స్వగ్రామం మరియు ప్రాంత అభివృద్ధికి ఎల్ఎన్ రెడ్డి చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. అమెరికాలో జరిగిన ఆటా వేడుకల్లో తెలుగు కీర్తిని ఇనుమడింపజేసేలా ఆయన వ్యవహరించిన తీరు గర్వకారణమని అన్నారు. ఆటా ఆధ్వర్యంలో రెండేళ్లకోసారి ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. కష్టపడి ఎదిగి సమాజానికి తిరిగి సేవ చేయాలనే తపనతో ముందుకు సాగుతున్న ఎల్ఎన్ రెడ్డి నేటి యువతకు ఆదర్శప్రాయుడని నాయకులు కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించి తెలుగు ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచులు గోపాల్, శ్రీను నాయక్, రామచందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు లచిరామ్ నాయక్, మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ యాదయ్య, బూనాథ్, ఉపసర్పంచులు పాండు నాయక్, రమణ నాయక్, ముత్యాలు, వార్డు సభ్యులు గణేష్ గౌడ్, రవి నాయక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి


**ఆత్మకూరు(ఎం),ఆగస్టు26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామం అభివృద్దే లక్ష్యంగా డోజర్ బండితో సిసి రోడ్ల చుట్టూ ఉన్న చెట్లను,రాళ్లను తొలగిస్తున్న సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి. సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ, వీధిలైట్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామ ప్రజలకు అందే విధంగా చూస్తానని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి వార్డు తిరుగుతూ వార్డులో ఉన్న సమస్యలన్నిటిని తెలుసుకొని పరిశుభ్రత చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేములపల్లిలో నేడు SIR పై గ్రామ సభ

**ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ..**

**కొత్త ఓటర్ల నమోదు, సవరణలకు అవకాశం**



**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** మండల ప్రజలకు, ఓటర్లకు, ప్రజాప్రతినిధులకు ముఖ్య సమాచారం. భారత ఎన్నికల సంఘం చేపడుతున్న ూ×= (ూజూవఎఱశ్రీ ×ఌవఅంఱజవ =వజఱంఱశీఅ) ప్రక్రియలో భాగంగా గురువారం ఆగస్టు 27న ఉదయం 9:30 గంటలకు వేములపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ గ్రామ సభలో ముసాయిదా ఓటర్ల జాబితా, తొలగింపుల జాబితాను ప్రజల సమక్షంలో పరిశీలించనున్నారు. జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని తెలియజేసి దరఖాస్తులు సమర్పించే అవకాశం కల్పించారు. అదేవిధంగా ఓటరు జాబితాలో కొత్తగా ఓటర్ల నమోదుతో పాటు అవసరమైన సవరణలకు సంబంధించిన దరఖాస్తులను కూడా స్వీకరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. కావున వేములపల్లి మండలంలోని ప్రజలు, ఓటర్లు, ప్రజాప్రతినిధులు గ్రామ సభకు హాజరై తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని తహసీల్దార్ కోరారు.

## కవితక్క రాఖీ భరోసా.. కార్యక్రమంలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలు

**కార్యక్రమంలో భాగంగా వేడుకలు**

**"ఆడబిడ్డగా అందరికీ అండగా ఉంటాం" --- సిరవేన స్వప్న**




**క్రైమ్ మిర్రర్.పెద్దపల్లి , జిల్లా ఆగస్టు 26:** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు పెద్దపల్లిలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకురాలు సిరవేన స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంనికి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, వ్యాన్ అసోసియేషన్, మానసిక వికలాంగుల స్ఫూర్తి కేంద్రంలో విద్యార్థులకు, సోదరులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సిరవేన స్వప్న మాట్లాడుతూ.. "ఆడబిడ్డగా ప్రతి అన్నదమ్ముడికి అండగా ఉంటాను. మీకు రక్షణగా నిలుస్తాను" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన లక్ష్యం ప్రజలకు భరోసా, రక్షణ కల్పించడమేనని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతి గ్రామం, ప్రతి వాడలో "అన్నా.. నీకు నేనున్నా" అనే ఆత్మీయత, రక్షణ భావనను చాటేలా ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సిరావేన స్వప్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బొంగోని శంకర్ గౌడ్, సిరిపురం శారదా, దాసరి సౌమ్య, మల్యాల కరుణాకర్, బొడిగె మహేష్, ఎంచెర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ భాస్కర్




**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ఆగస్ట్ 26 న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో గల జైపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు,సీఐ నవీన్,ఎస్ఐ భూమేష్ పుష్పగుచ్ఛాలు అందించి డీసీపీకి స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను,పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించిన డీసీపీ, పోలీస్ స్టేషన్ ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం రిసెప్షన్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో కేసుల వివరాల నమోదు, అప్‌లోడ్ ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల ఫైళ్లు, క్రైమ్ రికార్డులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతి,పెండింగ్ వ్యవహారాలపై సీఐ నవీన్,ఎస్ఐ భూమేష్‌లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక కృషి చేయాలని తెలిపారు. అలాగే రహదారి భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా,కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, వాటి అవసరం, ప్రాముఖ్యతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ,వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేసి మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. అనంతరం డీసీపీ ఎగ్గడి భాస్కర్ పోలీసు అధికారులతో కలిసి జైపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీలలో ఏసీపీ వెంకటేశ్వర్లు,సీఐ నవీన్,ఎస్ఐ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మైసిగండిలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మైసిగండి గ్రామంలో తీజ్ పండుగతో పాటు పాలు శుభకార్యాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## కూరెల్లలో మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా ఉదయ్ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగు బాక్సుల పంపిణీ కార్యక్రమం

**ఎరుకల ఉదయ్ భాస్కర్**

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు26/క్రైమ్ మిర్రర్:** ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ముందుకెళ్లాలని మహిళా చైతన్యం ఫరిడవిల్లే విధంగా ఉండాలని కోరుతూ ఎరుకల ఉదయ్ భాస్కర్ నిర్వహణలో తన తల్లిదండ్రులు ఎరుకుల కృష్ణమూర్తి– పద్మల గౌరవార్థం కూరెళ్ల గ్రామంలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ కూడా లంచ్ బ్యాగు,బాక్సుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్య వక్తలు మాట్లాడారు. సర్పంచ్ గడ్డం ముత్తమ్మ,ఉప సర్పంచ్ రమేష్,వార్డు మెంబర్లు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని వారి ప్రసంగాన్ని మహిళల పట్ల వారికి ఉండే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అదే క్రమంలో గ్రామంలో ఉన్న మహిళలకి ఒక్కొక్కరిగా బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. తర్వాత హెల్పింగ్ హాండ్స్ వారి ఫౌండేషన్ కుటుంబీకులను గ్రామ పార్టీ అఖిలపక్ష నాయకులు, గ్రామ మహిళా సంఘం సభ్యులు అందరూ కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.





## దొరకుంట గ్రామ సమీపంలో ఘోర బస్సు ప్రమాదం -- క్షతగాత్రులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ ఆగస్టు 26 క్రైమ్ మిర్రర్ :** కోదాడ మండలం దొరకుంట గ్రామ సమీపంలో ఈరోజు జరిగిన ఘోర బస్సు రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిసి కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను స్వయంగా పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన వైద్యం, అత్యవసర చికిత్స అందించాలని సూచించారు. తీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్యశాలలకు తరలించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వైద్యులను కోరారు. క్షతగాత్రుల చికిత్స విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన ఎంతో విషాదకరమని, ప్రమాదంలో గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ ఆకాంక్షించారు.

## న్యూ రాజు చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు తవిటి రాజు, ప్రవీణ్ లు మూటకొండూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ రాజు చికెన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్ , మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి మురళి,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ మండల నాయకులు లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.




# కోర్టు పరిధిలో భూమి..! కబ్జాలోకి ఎలా వచ్చింది.?

- ఈదులనాగులపల్లిలో సర్వే నంబర్లు 134, 135పై రైతుల ఆందోళన
- తమ భూములు తమకు దక్కే వరకు పోరాటం చేస్తారంటున్న రైతులు
- కోర్టు పరిధిలో ఉన్న భూములలో జేసీబీలతో రోడ్డు పనులు ఎలా చేస్తారు
- రియల్ వ్యాపారుల పనులను అడ్డుకున్న గ్రామస్తులు
- అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ రైతుల ప్రశ్న
- తహసీల్దార్‌కు ఫిర్యాదు.. కలెక్టర్‌ను కలవనున్న గ్రామస్తులు
- భూముల రక్షణ కొరకు కార్యాచరణ కమిటీ ఏర్పాటు
- రోడ్డు పనులకు అనుమతులు ఎవరు అనుమతులు ఇచ్చారు
- కోర్టు వివాదం నడుస్తుండగానే పనులెలా సాగిస్తారు







**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 26:** తమ భూములు తమకు దక్కేవరకు పోరాటం చేస్తామని ఈదులనాగులపల్లి గ్రామ రైతులు స్పష్టం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం మండలం, ఈదులనాగులపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 134, 135లోని భూములపై వివాదం కొనసాగుతోంది. తమ భూములకు సంబంధించిన వివాదం న్యాయస్థాన పరిధిలో ఉండగానే రియల్ ఎస్టేట్ వ్యాపారులు జేసీబీలతో రోడ్డు పనులు చేపట్టడం రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న భూమిలో పనులు చేపట్టేందుకు అనుమతి ఎవరు ఇచ్చారు? అధికారులు ఎందుకు స్పందించడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బుధవారం ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారులు జేసీబీలతో భూమి చుట్టూ మట్టి రోడ్డు వేస్తుండటాన్ని గమనించిన గ్రామస్తులు అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. అప్పటికే కొంత దూరం వరకు మట్టి రోడ్డు వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కోర్టులో వివాదం కొనసాగుతున్న భూమిలో ఎలాంటి నిర్మాణాలు, రోడ్డు పనులు, ఇతర మార్పులు జరగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై రైతులు ఆర్‌సీ పురం తహసీల్దార్‌ను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అయితే ఆమె ఇది తన పరిధిలోకి రాదని తప్పించుకున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న భూమిలో పనులు జరుగుతున్న అంశంపై సమగ్ర విచారణ చేపట్టి, భూముల రికార్డులు, కోర్టు కేసు వివరాలను పరిశీలించాలని గ్రామస్తులు ఆమెను కోరారు. వివాదాస్పద భూములను పరిరక్షించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు గ్రామస్తులు సమావేశం నిర్వహించారు. తమ భూములు తమకు దక్కే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సమస్యను జిల్లా స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు. భూముల పరి రక్షణ కోసం కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసి, తదుపరి పోరాట కార్యక్రమాలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. న్యాయస్థానంలో వివాదం కొనసాగుతున్న భూమిలో రియల్ వ్యాపారులు జేసీబీలతో రోడ్డు పనులు చేపట్టడంపై అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కోర్టు పరిధిలోని భూములలో రోడ్డు పనులు చేపట్టడానికి అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎవరు ఇచ్చారు? రికార్డులను పరిశీలించకుండానే పనులు ఎలా కొనసాగుతున్నాయనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూమి హద్దులు, రికార్డులు, కోర్టు కేసు పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేదంటే తమ భూమి తమకు దక్కేవరకు పోరాటం తీవ్ర తరం చేస్తామని ఈదులనాగులపల్లి గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# బస్సు ప్రమాదంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తాం

**బస్సు ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు**




**కోదాడ ఆగస్టు 26 క్రైమ్ మిర్రర్:** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దొరకుంట శివారులో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు.హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ఫ్రెష్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ఐరన్ లోడ్‌తో వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే. నరసింహ కలిసి ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను స్థానికులను, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదం జరగడం అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కోదాడ ఆసుపత్రికి, తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు, వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సంఘటన ప్రాంతంలో స్థానిక పోలీస్ అధికారులు, రెవెన్యూ , వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి బీర్ల ఫౌండేషన్ ఆర్థిక చేయూత

ఆత్మకూరు(ఎం),ఆగస్టు26/క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పంజాల లక్ష్మీ - కీర్తిశేషులు రాములు కుమార్తె మమత వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్పన్ బీర్ల అనిత ఐలయ్య 5,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆడబిడ్డల వివాహాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వ విప్ శాసన సభ్యులు ఐలయ్యకి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్యకి మమత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,ఆత్మకూరు మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్,మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దిగోజు నరసింహ చారి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్, మాజీ పల్లెపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎగ్గిడి యాదగిరి, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బత్తిని నరసింహ, బూడిద రామకృష్ణ, బత్తిని చందు,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులుగా సిహెచ్. బాలకృష్ణ నియామకం

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

హైదరాబాద్,క్రైమ్ మిర్రర్:- హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ,రజక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరాజు రాజేష్ కుమార్ వనపర్తి హాజరయ్యారు.జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా నియామకాలు జరిగాయి అందులోభాగంగా జిల్లా కార్యదర్శిగా తిప్పరాజు కృష్ణ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిహెచ్ రాకేష్,జిల్లా యూత్ అధ్యక్షులుగా సిహెచ్. బాలకృష్ణ,అంబర్ పేట అధ్యక్షులుగా సోమరాజు రాజు లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా అధ్యక్షులు కొండ్రాతి రమేష్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆదేశానుసారం పనిచేస్తామని వారన్నారు. రాష్ట్ర , జిల్లా కమిటీల తరపున నూతన సభ్యులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల అర్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకటేష్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బాచుపూర్ వెంకటయ్య,అక్కెనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ సమస్యల పరిష్కారంపై జరుగుతున్న పాదయాత్ర జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు



ఆత్మకూరు(ఎం),ఆగస్టు26/క్రైమ్ మిర్రర్: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమస్యల పరిష్కారంపై జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయండంటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు బుధవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టు సమస్యలు పరిష్కరించాలని జరిగే పాదయాత్ర జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు బడ్జెట్ కేటాయించి పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందని అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్రంలో జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు కాలువలు పూర్తిచేసి రైతులకు సాగు త్రాగు నీరు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ పూర్తి చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అని వెంటనే సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సాగు త్రాగునీరు అందించే విధంగా రాష్ట్రంలో జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు కాలువను పూర్తి చేస్తామని మాటలు చెప్పినను ఆత్మకూరు (ఎం)మండలంలో సంవత్సరాల తరబడిగా బునాదిగాని కాలువ పెండింగ్లో ఉన్నదని సిపిఎం పార్టీ ఆందోళన పోరాటాలు చేసిన సందర్భంలో ఎన్నో కొన్ని నిధులు ఇస్తూ పనులు అవుతున్నాయి అన్నట్టుగా ప్రభుత్వం చేస్తున్నదని చిత్తశుద్ధితో బడ్జెట్ కేటాయించి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేసి వెంటనే పూర్తి చేయవలసిన అవసరం ఉన్నదని పెండింగ్ ప్రాజెక్టుల సాధనకై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 29 30 31 తేదీల్లో జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని అదేవిధంగా తేదీ 31హైదరాబాదులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, మండల నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి,మల్లెల శ్రీశైలం,వెంకటరెడ్డి, నరసింహ, కేశవులు, సత్తయ్య, రాములు, యాదయ్య, రాజు, ఎల్లయ్య, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# పాము విష ప్రభావంతో ప్రాణాపాయ స్థితికి చేరిన వ్యక్తికి యశోద వైద్యుల అత్యవసర చికిత్స




క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ఛాతిలో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి వచ్చి స్పృహ కోల్పోయిన 48 ఏళ్ల వ్యక్తిని అత్యవసర చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి కాపాడినట్లు మలక్పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు ఈ వివరాలను వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు కు చెందిన నారామోని శేఖర్ (48) ఛాతి మధ్యభాగంలో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి రావడంతో పాటు నొప్పి వెనుక వైపునకు వ్యాపించి అనంతరం స్పృహ కోల్పోయారు. అత్యంత విషమ పరిస్థితిలో ఆసుపత్రికి తరలించగా, ఆయన ఆక్సిజన్ స్థాయిలు గణనీయంగా పడిపోవడంతో వెంటనే ఇంట్యూబేషన్ చేసి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ప్రాథమిక పరీక్షల్లో గుండెకు సంబంధించిన తీవ్రమైన సమస్యలు కూడా గుర్తించామని వైద్యులు తెలిపారు. ట్రోపోనిన్-1 పాజిటివ్‌గా రావడంతో పాటు, 2డి ఎకో పరీక్షల్లో గుండె పంపింగ్ సామర్థ్యం సుమారు 30 శాతానికి పడిపోయినట్లు గుర్తించారు. లెఫ్ట్ వెంట్రిక్యులర్ డిస్ఫంక్షన్‌లో తీవ్రమైన లోపం, రీజినల్ వాల్ మోషన్ అబ్‌నార్మాలిటీస్, మోడరేట్ మైట్రల్ రిగర్జిటేషన్ వంటి సమస్యలు ఉన్నట్లు వెల్లడైంది. అయితే న్యూరాలజీ, కార్డియాలజీ, క్రిటికల్ కేర్ తదితర విభాగాల నిపుణులు సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఇది కేవలం గుండెపోటు సమస్య కాదని, న్యూరోటాక్సిక్ పాము విష ప్రభావం కారణంగా నాడీ వ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థతో పాటు గుండెపై కూడా తీవ్ర ప్రభావం పడినట్లు నిర్ధారించారు. రోగికి టైప్-1 రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌తో పాటు తీవ్రమైన కార్డియాక్ ఇన్వాల్వ్‌మెంట్ ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సీటీ బ్రెయిన్ పరీక్షల్లో కూడా ఎలాంటి ముఖ్యమైన అసాధారణత కనిపించలేదన్నారు. రోగికి యాంటీ స్నేక్ వెనంతో పాటు అత్యాధునిక ఇంటెన్సివ్ కేర్ చికిత్స అందించారు. చికిత్సకు క్రమంగా స్పందించిన శేఖర్‌లో స్పృహ మెరుగుపడటంతో పాటు రెండు కాళ్లలో కనిపించిన కండరాల అదుర్లు తగ్గాయని వైద్యులు తెలిపారు. శ్వాసకోశ పనితీరు మెరుగుపడటంతో క్రమంగా వెంటిలేటర్ సహాయాన్ని తొలగించి ఆక్సిజన్ సపోర్ట్ కొనసాగించారు. ఈ కేసులో శరీరంలోని పలు కీలక వ్యవస్థలు ఒకేసారి ప్రభావితమవడం ప్రధాన సవాలుగా నిలిచిందని వైద్యులు పేర్కొన్నారు. న్యూరోటాక్సిక్ విష ప్రభావంతో నాడీ వ్యవస్థ దెబ్బతినడం, వెంటిలేటర్ అవసరమైన శ్వాస వైఫల్యం, గుండె పనితీరులో తీవ్ర సమస్యలు తలెత్తడంతో జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్, కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల నిపుణులు సమన్వయంతో చికిత్స అందించినట్లు తెలిపారు. అవసరమైన పరీక్షల ద్వారా ఊపిరితిత్తుల్లో వచ్చిన మార్పులను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు, పొటాషియం స్థాయిల్లో వచ్చిన అసమతుల్యతను కూడా నిపుణుల పర్యవేక్షణలో సరిచేశామని వైద్యులు వెల్లడించారు. సకాలంలో సరైన నిర్ధారణ, యాంటీ స్నేక్ వెనం, అత్యాధునిక క్రిటికల్ కేర్ చికిత్స వల్లే రోగి ప్రాణాలను కాపాడగలిగామని వారు తెలిపారు. సమావేశంలో కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రంగా సంతోష్ కుమార్, సీనియర్ కన్సల్టెంట్, హెచ్ ఓ డి, క్రిటికల్ కేర్ మెడిసిన్ డాక్టర్ కళాధర్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శబరి నాథ్ సముద్రాల తదితరులు ఉన్నారు.




## వెల్జాల్‌లో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జామి మసీదు కమిటీ అధ్యక్షుడు ఎం.డి. సయీద్ ఆధ్వర్యంలో ముస్లిం యువకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహబూబ్ సుభానీ దర్గాలో పూలు సమర్పించి ఫాతేహాలు నిర్వహించారు. అనంతరం మసీదు కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ మహమ్మద్ ఇంతియాజ్ ఖాద్రి మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త జయంతిని మిలాద్-ఉన్-నబీగా జరుపుకుంటారని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త పేరును ఉచ్చరించినప్పుడు, రాసినప్పుడు గౌరవ సూచకంగా "సల్లల్లాహు అలైహి వసల్లం" అని పలకాలని సూచించారు. ప్రవక్త బోధనలు, సందేశాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అజీజ్, ఆరిఫ్, రషీద్, సుభాన్, నయీం, ఖాజా మైనుద్దీన్, గౌస్, ఖదీర్, యూసుఫ్, రఫీక్, జాఫర్, ఖవిజానీ, రహీం, సైదులు, అఖిల్, అక్బర్, అలీమ్, జానీ, నఫీర్, చోటు, భయం ఖురేషీ, రహీం ఖురేషీ, హైమద్, అబ్దుల్ ఖయ్యూం, అసిఫ్, ఇమ్రాన్, సోహన్, సోహెల్, ఆఫ్టాబ్, భారీ తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండిలో ఘనంగా మొలకల పండగ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీలో లంబాడీ సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో తీజ్ మహోత్సవం (మొల్కల పండుగ) వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లంబాడీ సోదర సోదరీమణులు తీజ్ పండుగ విశిష్టత, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పండుగ నిర్వహణ వెనుక ఉన్న సాంస్కృతిక ప్రాధాన్యతను ఎమ్మెల్యేకు వివరించారు. వారి ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానంపై ఎమ్మెల్యే ఆసక్తిగా తెలుసుకున్నారు. అనంతరం లంబాడీ సోదర సోదరీమణులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారితో కొంత సమయం ప్రత్యేకంగా గడిపారు. అనంతరం మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, లంబాడీ సమాజ ప్రతినిధులతో కలిసి సంప్రదాయ వేడుకల్లో పాల్గొని, ఆరాధ్య దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో లంబాడీ సమాజం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. వారి ప్రత్యేక ఆచారాలు, పండుగలు తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకలని పేర్కొన్నారు. తీజ్ మహోత్సవం సందర్భంగా లంబాడీ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తమ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు.



# 29న అమీన్‌పూర్‌లో భారీ నిరసన..

- 22ఎ జాబితా నుంచి భూములను తొలగించాలి: తుమ్మల పాండురంగారెడ్డి
- 22ఎ జాబితాతో నిలిచిన భూముల క్రయవిక్రయాలు
- 600 ఎకరాల భూములపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి
- హెచ్‌ఎండిఎ లేఅవుట్ల భూములపైనా 22ఎ ప్రభావం
- పెళ్లిళ్లు, అత్యవసర అవసరాలకు ఆస్తులు అమ్ముకోలేని పరిస్థితి
- 21 ఏళ్ల క్రితం రిజిస్ట్రేషన్లు.. ఇప్పుడు నిషేధిత జాబితాలోనా?
- నవ్యనగర్ చౌరస్తాలో 29న భారీ నిరసన, హాజరు కానున్న 15 వేల మంది
- ప్రతి కాలనీ నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలి
- రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేపడతాం
- అధికారులు రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలి
- 22ఏ ఎత్తివేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష
- ఎంఆర్‌ఓ, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల ముట్టడికి హెచ్చరిక
- భూ హక్కుదారులకు న్యాయం జరిగే వరకు పోరాటం



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 26:** అమీన్‌పూర్ పరిధిలో 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న భూములపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి, అర్హులైన భూ హక్కుదారులకు న్యాయం చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 22ఎ జాబితా కారణంగా భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమీన్‌పూర్‌లోని హెచ్‌ఎండిఎ లేఅవుట్లు, ఇంద్రక్రిశాట్ కాలనీ, మోడీ బిల్డర్స్, చక్రపురికాలని లకు సంబంధించిన భూములు సైతం 22ఎ జాబితాలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అమీన్‌పూర్ పరిధిలో సుమారు 600 ఎకరాల భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు తెలుస్తోందని, ఏ ప్రాతిపదికన ఈ భూములను జాబితాలో చేర్చారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 22ఎ జాబితా వల్ల అత్యవసర అవసరాల కోసం సొంత భూములు, ఇళ్లను విక్రయించుకోలేని పరిస్థితి ఏర్పడిందని పాండురంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లిళ్లు, ఇతర కుటుంబ అవసరాల కోసం ఆస్తులు విక్రయించాలన్నా రిజిస్ట్రేషన్లలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. బ్యాంకులు రుణాలు ఇచ్చి, గతంలో రిజిస్ట్రేషన్లు జరిగిన భూములను ఇప్పుడు నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు అయోమయానికి గురవుతున్నారని విమర్శించారు. 22ఎ సమస్య పరిష్కారం కోసం ఈ నెల 29న అమీన్‌పూర్‌లోని నవ్యనగర్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాండురంగారెడ్డి తెలిపారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కార్యక్రమానికి హాజరుకానున్నట్లు చెప్పారు. ప్రతి కాలనీ నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 22ఎ నిబంధనను ఎత్తివేయాలని, అర్హులైన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమం చేపడతామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే ఎంఆర్‌ఓ, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతామని హెచ్చరించారు. పిఎస్‌ఆర్ కాలనీలో సుమారు 21 ఏళ్ల క్రితమే రిజిస్ట్రేషన్లు జరిగాయని, బ్యాంకులు సైతం రుణాలు మంజూరు చేశాయని పాండురంగారెడ్డి పేర్కొన్నారు. ఇన్నేళ్ల తర్వాత అదే భూములను నిషేధిత జాబితాలో చేర్చడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాలో భూములను చేర్చడానికి సంబంధించిన రికార్డులు, ఆధారాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. 22ఎ జాబితాలో అమీన్‌పూర్ భూములను చేర్చిన అంశంపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, పాత రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలు, భూ హక్కులను పరిశీలించాలని పాండురంగారెడ్డి కోరారు. నిషేధిత జాబితాలో అర్హత లేని భూములు ఉంటే వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. 22ఎ నిబంధనను ఎత్తివేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమని ఆయన హెచ్చరించారు. అమీన్‌పూర్‌లోని అన్ని కాలనీల ప్రజలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భూ హక్కుదారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తుమ్మల పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ క్రిష్ణ, ఉపేందర్ రెడ్డి, పి ఎస్ ఆర్ కాలనీ అధ్యక్షుడు అవంస శ్రీనివాసరావు, యూనుస్, ఆమీన్పూర్ మాజీ ఇంచార్జ్ సర్పంచ్ మంజుల చంద్రశేఖర్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, ఆయాకాలనీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో యథేచ్ఛగా నిర్మాణాలు కూల్చేసిన రెవెన్యూ అధికారులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26:** ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికార యత్రాంగం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా... అక్రమార్కులకు చీమకుట్టినట్టయినా ఉండటం లేదు. జీహెచ్‌ఎంసీ తొర్రూరు డివిజన్ పరిధి మునగనూరులో సర్కార్ భూములు కబ్జాకు గురవుతుండటం ఓ వైపు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉంది. అయినా కూడా కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూమిలో పాగా వేసేందుకు సమాయమత్తమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గతంలో హెచ్చరించినా సరే... అదేమీ పట్టించుకోకుండా మళ్లీ నిర్మాణాలు చేపట్టడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణం కూల్చివేత ప్రభుత్వ సర్వే నెంబర్ 42ను ఆనుకొని ఉన్న సర్వే 66ను చూపిస్తూ కొందరు అక్రమార్కులు తెగబడ్డారు. గవర్నమెంట్ భూమిలోని సుమారు రూ.కోటి రూపాయలు విలువచేసే భూమిని అప్పన్నంగా కొట్టేసే ప్రయత్నం చేశారు. ఇక్కడ గజం ధర సుమారు 70వేలకు పైనే ఉంటుందని చెబుతున్నారు. అలాంటి హాట్ కేక్‌గా ఉన్న భూమిని కొందరు స్థానిక లీడర్లు, మాజీ ప్రజాప్రతినిధుల పేరు చెప్పుకుంటూ భూమిని కొట్టేసే ప్లాన్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన అబ్దుల్లాపూర్‌మెట్ ఆర్‌ఐ మహేష్ తన సిబ్బందితో కలిసి వెళ్లి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అయితే ఇదే ప్రాంతంలో ఇప్పటికే 10కి పైగా ఇళ్లను అక్రమంగా నిర్మించినట్టు గుర్తించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు చెప్పారు. ఇప్పటికైనా కలెక్టర్ వెంటనే స్పందించి సర్వే నెంబఱ్ 60లోని భూమిని కాపాడాలని కోరుతున్నారు.





# ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాల జోరు...!

# చోద్యం చూస్తున్న అధికారులు...!!

- హెచ్ఎండీఏ అనుమతుల పేరుతో బిల్డర్ల మాయాజాలం..
- సెట్‌బ్యాక్‌లు లేకుండానే ఐదు అంతస్తులు నిర్మాణం
- అనుమతులకు భిన్నంగా నిర్మాణాలపై పలు అనుమానాలు
- కొనుగోలుదారులను ఆకర్షిస్తున్న బిల్డర్ల ప్లెక్సీ పోస్టర్లు
- అదమరిచి ఫ్లాట్లు కొంటే నష్టపోయేది కొనుగోలుదారులే..!
- నిద్రావస్థలో అధికారులు, పర్యవేక్షణపై స్థానికుల అనుమానాలు
- నిర్మాణ దశలోనే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్
- అక్రమ నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించాలని స్థానికుల డిమాండ్
- అక్రమార్కులు అక్రమాలకు పాల్పడితే క్రైమ్ మిర్రర్ కాపు కాపు కాస్తుంది
- అధికారులు అలసత్వం వహిస్తే క్రైమ్ మిర్రర్ తట్టి లేపుతుంది








**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 26:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. కొందరు బిల్డర్లు “హెచ్ఎండీఏ అనుమతులు ఉన్నాయి” అంటూ ప్లెక్సీలు వేసి మరి ప్రచారం చేస్తున్నారు. దింతో భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. సెట్‌బ్యాక్‌లు లేకుండానే ఐదు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారని, అనుమతుల పేరుతో కొనుగోలుదారులను ఆకర్షించి ఫ్లాట్లు విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. హెచ్ఎండీఏ అనుమతి ఉందని చెప్పడం మాత్రమే కాకుండా.. క్షేత్రస్థాయిలో నిర్మాణం ఆమోదిత ప్లాన్‌కు అనుగుణంగా ఉందా?, సెట్‌బ్యాక్‌లు నిబంధనల ప్రకారం ఉన్నాయా?, అనుమతించిన అంతస్తులకే నిర్మాణం పరిమితమైందా? అనే అంశాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే భవిష్యత్‌లో పార్కింగ్, డ్రైనేజీతో పాటు అత్యవసర సమయాల్లో అగ్నిమాపక వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిల్డర్ల మాటలను నమ్మి ఫ్లాట్లు కొనుగోలు చేసిన అనంతరం నిర్మాణాలు అక్రమమని తేలితే అమాయక కొనుగోలుదారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఫ్లాట్ కొనుగోలు చేసే ముందు హెచ్ఎండీఏ అనుమతి, ఆమోదిత బిల్డింగ్ ప్లాన్, సెట్‌బ్యాక్‌లు, అనుమతించిన అంతస్తుల సంఖ్య తదితర వివరాలను పూర్తిగా పరిశీలించాలని సూచిస్తున్నారు. ఇక ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతుల్లో పేర్కొన్న వివరాలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణాలకు మధ్య తేడా ఉందా లేదా అన్నది పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు తేలితే సంబంధిత బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలు పూర్తయ్యే వరకు వేచి చూడకుండా నిర్మాణ దశలోనే అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. హెచ్ఎండీఏ అనుమతుల పేరుతో నిబంధనల ఉల్లంఘన జరుగుతుందా అన్న అంశంపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడాలని కోరుతున్నారు. అయితే ఇట్టి విషయంలో మున్సిపాలిటీ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్డర్లకు మున్సిపల్ అధికారులు అనుమతుల మాటున సహకరిస్తున్నట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు పెద్ద గండి పడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి, విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చూస్తున్నారు.

# రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు

**రామకృష్ణాపూర్, ఆగస్టు 26 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో వైద్య సదుపాయాలను విస్తరిస్తున్నారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పర్యవేక్షణలో, డీవైసీఎంఓ డాక్టర్ మధుకుమార్ నేతృత్వంలో ఆసుపత్రిలో ఆధునిక పరికరాలు, మెరుగైన వసతులను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో స్థానికంగానే క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడటంతో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో రోజుకు 200 నుంచి 300 వరకు ఉన్న ఇన్‌పేషెంట్ల సంఖ్య ప్రస్తుతం 400 నుంచి 500కు చేరినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. వైద్య సేవలపై నమ్మకం పెరగడంతో సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు స్థానిక ఆసుపత్రికే ప్రాధాన్యం ఇస్తున్నారు. గతంలో నెలకు సుమారు 50 నుంచి 60 శస్త్రచికిత్సలు మాత్రమే జరిగేవి. ప్రస్తుతం నెలకు 200 నుంచి 300 వరకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారు. సాధారణ శస్త్రచికిత్సలతో పాటు క్లిష్టమైన కేసులకు కూడా స్థానికంగానే చికిత్స అందిస్తున్నారు. ఇటీవల కడుపునొప్పితో ఆసుపత్రికి వచ్చిన ఓ మహిళను వైద్యులు పరీక్షించారు. ఆమె కడుపులో దాదాపు రెండు కిలోల బరువున్న గడ్డ ఉన్నట్లు గుర్తించారు. వైద్య బృందం అవసరమైన పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్స ద్వారా గడ్డను విజయవంతంగా తొలగించింది. ప్రస్తుతం బాధితురాలు ఆరోగ్యంగా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఆర్థోపెడిక్ విభాగంలో మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలను కూడా నిర్వహిస్తున్నారు. గతంలో ఇటువంటి చికిత్సల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం స్థానికంగానే శస్త్రచికిత్సలు అందుబాటులోకి రావడంతో రోగులకు ప్రయాణ, ఆర్థిక భారం తగ్గుతోంది. ఆసుపత్రిలో రోగులకు అందించే సేవల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ల్యాబ్ పరీక్షల ఫలితాలను ప్రింట్ రూపంలో నేరుగా రోగులకు అందిస్తున్నారు. సీటీ స్కాన్ ఫిలింలను కూడా రోగులకే అందజేస్తున్నారు. సిబ్బంది విధుల్లో యూనిఫాం పాటిస్తూ రోగులకు జవాబుదారీతనంతో సేవలందిస్తున్నారు.



# ప్రాజెక్టుల పూర్తికై, మూసీ మురికి నీళ్లకు ప్రత్యయమునయంగా గోదావరి జలాలకై ఊరు వాడై కదులుదాం..

- ప్రభుత్వం నుండి నిధుల సాధనకై సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను, మహాధర్నా ను జయప్రదం చేయండి
- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

**భూధాన్ పోచంపల్లి, క్రైమ్ మిర్రర్:** ప్రాజెక్టుల పూర్తికై , మూసీ మురికి నీళ్లకు ప్రత్యయమునయంగా గోదావరి జలాల సాధనకై ఊరు వాడై కదులుదామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుండి నిధుల సాధనకై సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 29, 30,31తేదీలలో నిర్వహిస్తున్న పాదయాత్రను 31న మహాధర్నాలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. బుధవారం రోజున పోచంపల్లి పట్టణ కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం భువనగిరి చౌరస్తా వద్ద మరియు పిల్లాయపల్లి గ్రామాలలో “ పాద యాత్ర పోస్టర్ “ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ జిల్లాలో సాగు త్రాగునీటి కోసం ఎంతో కీలకమైన బస్వాపూర్, గంధమల్ల చర్లగూడెం లాంటి బహులార్థక సాధక ప్రాజెక్టుల నిధుల కొరత వల్ల ఏళ్ల తరబడి పనులు పెండింగ్ లో ఉన్నవని తెలిపారు.ఈ ప్రాజెక్టులను తగిన నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేసి జిల్లా ప్రజల సాగు, త్రాగునీరు సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పిల్లాయపల్లి కాల్వకు నిధుల విడుదలలో తీవ్ర జాప్యం వల్ల పనులు అర్ధంతారంగా ఆగిపోయాయని అన్నారు. పిల్లాయపల్లి కాల్వ పెండింగ్ పనులను పూర్తి చేయాలని అన్నారు. కాళేశ్వరం నీటిని శామీర్ పేట చెరువునులోకి తెచ్చి మిని రిజర్వాయర్ చేసి అక్కడి నుండి ఏదిలాబాద్ ద్వారా ఫిలాయపల్లి కాల్వలోకి గోదారి జలాలను అందించాలని కోరారు. ఇప్పటికే మూసీ మురికి నీళ్ల వల్ల మండల ప్రజలు అనేక అనారోగ్యాల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మురికి నీళ్ళకు బదులుగా గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాల సాధనకై, ప్రాజెక్టుల, కాల్వల పూర్తి కోసం పాదయాత్రలో, మహా ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పత్తి బిక్షపతి, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, గూడూరు రాంరెడ్డి, భేతి కమలమ్మ, పొన్నమోని కృష్ణ, నాయకులు అలీ, మల్లారెడ్డి, చామరగుండ్ల నారాయణ రైతులు పెరుమాండ్ల దానయ్య బాలయ్య ఈశ్వరయ్య నరసింహ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

